# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | గురువారం, 31 - అక్టోబర్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 86 | పేజీలు 08 | వెల : 6/-


## కూల్చడాలు తప్ప చేసిందేమీ లేదు

### చిట్టినాయుడూ.. నువ్వా కేసీఆర్‌ను తుడిచేది?

### రేవంత్‌రెడ్డి లాంటి హౌలాకు భయపడం: కేటీఆర్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కట్టిందేమీ లేదు.. కూల్చడాలు తప్ప.. రేవంత్‌రెడ్డి పది నెలల పాలనలో ప్రజలకు ఇచ్చిన దానికన్నా.. వాళ్ల నుంచి లాక్కున్నదే ఎక్కువని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. నమ్మి నానబోస్తే పుచ్చులు చేతికొచ్చినట్లు ఆయన పాలన ఉందని బుధవారం ఎక్స్ వేదికగా ఆయన ఎద్దేవా చేశారు. రేవంత్ పదవుల కోసం పరితపిస్తున్నారని, నాడు.. కేసీఆర్ ఉన్నపదవిని తృణప్రాయంగా వదిలేశారని, ఉద్యమానికి తన ప్రాణాన్ని ఫణంగా పెట్టారన్నారు. అలాంటి కేసీఆర్‌పై నోటికొచ్చినట్లు మాట్లాడతావా అంటూ మండిపడ్డారు. కాగా, ఎన్నికల హామీలు అమలు చేయాలని వాట్సాపలో ప్రశ్నించిన భాస్కర్ ముదిరాజ్‌పై మహబూబ్‌నగర్ సీఐ అప్పయ్య బెల్ట్‌తో కొట్టిన ఘటనపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. బుధవారం బాధితునితో హైదరాబాద్ నుంచి ఫోన్లో మాట్లాడిన ఆయన.. రేవంత్‌రెడ్డి లాంటి హౌలా వ్యక్తుల బెదిరింపులకు భయపడేది లేదన్నారు.

### శుభాకాంక్షలు




పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోజిలాషులకు "టైమ్స్ ఆఫ్ వార్త" దీపావళి శుభాకాంక్షలు

**సెలవు**

దీపావళి సందర్భంగా 'టైమ్స్ ఆఫ్ వార్త' కార్యాలయానికి గురువారం సెలవు. శుక్రవారం పత్రిక వెలువడదు. పునర్దర్శనం శనివారం

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

## కులగణనతో మోడీపై యుద్ధభేరి

### రాష్ట్రంలో కులగణన పూర్తిచేసి సన్నద్ధమవుదాం : సీఎం రేవంత్‌రెడ్డి



- దేశ వ్యాప్తంగా చేపట్టే పరిస్థితిని కల్పిద్దాం.. రోల్ మోడల్‌గా తెలంగాణ
- ప్రజలకు రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టాలి
- పార్టీకి నష్టం చేస్తే సహించం.. విపక్షాల కుట్రల్ని తిప్పికొట్టాలి: రేవంత్


టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణలో ప్రభుత్వం చేపట్టనున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ కులగణన దేశానికే రోల్ మోడల్ కానుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇది.. దేశానికి రాహుల్‌గాంధీని ప్రధానిని చేసేలా ఉంటుందన్నారు. నవంబరు 31 కల్లా రాష్ట్రంలో కులగణనను పూర్తి చేసుకుని.. దేశవ్యాప్తంగా దీనిని చేపట్టాల్సిన పరిస్థితి కల్పించాలని, ఈ దిశగా ప్రధాని నరేంద్రమోదీపై తెలంగాణ నుంచే యుద్ధం ప్రకటించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, రాజకీయ కుల సర్వే నిర్వహిస్తున్న నేపథ్యంలో బుధవారం గాంధీభవన్‌లో టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన అవగాహన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో తెలంగాణ మోడల్‌ను పరిగణనలోకి తీసుకునేలా మోడల్ డాక్యుమెంట్‌ను కేంద్రానికి పంపుతామన్నారు. తెలంగాణలో కులగణన చేపడతామంటూ ఎన్నికల సందర్భంగా రాహుల్‌గాంధీ మాట ఇచ్చారని గుర్తు చేశారు. గాంధీ కుటుంబం ఒక్కసారి మాట ఇచ్చారంటే ఎట్టిపరిస్థితుల్లోనూ నెరవేర్చి తీరతారని అన్నారు. రాహుల్‌గాంధీ మాటను నిలబెట్టడం కాంగ్రెస్ నాయకులందరి బాధ్యత అని స్పష్టం చేశారు. "మనం మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టే వారసులం. రేవంత్ రెడ్డికి ప్రత్యేక గుర్తింపు ఏమీ లేదు. కాంగ్రెస్ పార్టీయే రేవంత్‌రెడ్డికి గుర్తింపు ఇచ్చింది. మీరంతా కష్టపడితేనే నాకు ఈ బాధ్యత వచ్చింది. గాంధీ కుటుంబం మాట ఇచ్చిందంటే మరో చర్చకు తావు లేదు. చర్చకు అవకాశం ఇచ్చారంటే వారు పార్టీ ద్రోహులే" అని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. కాగా, కాంగ్రెస్ పార్టీ ఎజెండాతోనే ప్రజల్లోకి వెళ్లామని, పార్టీ విధానాన్ని అమలు చేయడమే ప్రభుత్వ విధానమని సీఎం రేవంత్ అన్నారు. అందుకే కాంగ్రెస్ భావజాలంతో సంబంధం ఉన్న గోపిశెట్టి నిరంజన్‌ను బీసీ కమిషన్ చైర్మన్‌గా నియమించుకున్నామని తెలిపారు. పని చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నా.. ప్రతి క్షణం సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలపై ఉందన్నారు. కులగణన ఎక్స్‌రే మాత్రమే కాదని, ఇది మెగా హెల్త్ చెకప్ లాంటిదని అభివర్ణించారు. కులగణనపై సమన్వయం చేసుకునేందుకు అన్ని జిల్లాలకు పరిశీలకులను నియమించాలని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌కు సీఎం సూచించారు. ఈ విషయంలో నేతలు, కార్యకర్తలు బాధ్యతగా పనిచేయాలని, కష్టానికి ఫలితం ఉంటుందని చెప్పారు. రాహుల్‌గాంధీ ఇచ్చిన మాటను అమలు చేసే క్రమంలో ఎవరు అభ్యంతరకరంగా వ్యవహరించినా వారిని పార్టీ క్షమించబోదని స్పష్టం చేశారు. ఇక ప్రతిపక్షాలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా డీఎస్సీ పూర్తి చేసి ఉద్యోగ నియామక పత్రాలు అందించామని గుర్తు చేశారు. ఈ పది నెలల్లో 50 వేల ఉద్యోగ నియామక పత్రాలు అందజేశామన్నారు. గ్రూప్-1 విషయంలోనూ విపక్షాలు రకరకాల అపోహలు సృష్టించి అడ్డుకోవాలని చూశాయని సీఎం ఆరోపించారు. జీవో, నోటిఫికేషన్ ఇచ్చినప్పుడు, ప్రిలిమ్స్ ఫలితాలు వచ్చినప్పుడు కాకుండా..మెయిన్స్ నిర్వహించే సందర్భంలో జారీ చేసిన జీవో 29పై కోర్టుకు వెళ్లారని, వారి పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసిందని గుర్తు చేశారు.

మిగతా 6లో..

## ప్రభుత్వ ఉద్యోగులకు తీపి కబురు

### దీపావళి సందర్భంగా డీఏ ఉత్తర్వులు విడుదల



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

దీపావళి పండుగ సందర్భంగా రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు చెప్పింది. 3.64 శాతం కరువు భత్యం (డీఏ) పెంచుతూ ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో ఉద్యోగులకు ఐదు డీఏలు బకాయిలున్న విషయం తెలిసిందే. ఇటీవల మంత్రివర్గ సమావేశంలో ఒక డీఏను ఇవ్వాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఉద్యోగుల బేసిక్ పే 22.75 శాతం నుంచి 26.39 శాతానికి పెరిగిందని వివరించారు. ప్రకటించిన డీఏ 2022, జులై ఒకటో తేదీ నుంచి వర్తిస్తుందని ప్రకటించారు. నవంబరు జీతంతో కలిపి పెరిగిన డీఏ చెల్లింపులు చేయనున్నట్టు తెలిపారు. 2022, జులై ఒకటి నుంచి ఈ ఏడాది అక్టోబర్ 31 వరకు డీఏ బకాయిలు జీపీఎఫ్ ఖాతాలో జమ చేయనున్నట్టు స్పష్టం చేశారు. వచ్చేనెల నుంచి పెరిగిన డీఏను జీతంతోపాటు చెల్లిస్తామని పేర్కొన్నారు. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీలోపు ఉద్యోగ విరమణ పొందే ఉద్యోగుల డీఏ బకాయిలు 17 సమాన వాయిదాల్లో చెల్లింపులు చేయనున్నట్టు ఉత్తర్వుల్లో తెలిపారు. సీపీఎస్ ఉద్యోగులకు డీఏ బకాయిలు 10 శాతం ప్రాన్ ఖాతాకు జమ చేస్తామని పేర్కొన్నారు. 90 శాతం వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి 17 సమాన వాయిదాల్లో చెల్లింపులు చేయనున్నట్టు వివరించారు. జీపీఎఫ్ ఖాతాలు లేని ఫుల్ టైం కంటింజెంట్ ఉద్యోగులకు వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి 17 సమాన వాయిదాల్లో చెల్లింపులు చేపడతామని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులకు డేర్‌నెస్ రిలీఫ్ (డీఆర్)ను ప్రకటిస్తూ ఆయన ఉత్తర్వులు జారీ చేశారు. వారికీ 2022, జులై ఒకటి నుంచి వర్తిస్తుందని స్పష్టం చేశారు. డీఆర్ బకాయిలు వచ్చే ఏడాది జనవరి నుంచి 17 సమాన వాయిదాల్లో చెల్లింపులు చేయనున్నట్టు ప్రకటించారు.

## స్థానిక బిసి రిజర్వేషన్లపై ప్రత్యేక కమిషన్




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బిసి రిజర్వేషన్ల అమలుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని హైకోర్టు ఆదేశించింది. స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్ల కు సంబంధించి ఇటీవల రాష్ట్ర ప్రభు త్వం ఒక జీవో విడుదల చేసిన విష యం విదితమే. ఈ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం బిసి కమిషన్‌కు అప్పజెప్పడాన్ని హైకోర్టు తప్పుబట్టింది. ఇందుకోసం రెండు వారాల్లో ప్రత్యేకంగా క మిషన్ ఏర్పాటు చేయాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. బిసి కమిషన్‌కు అధ్యయనం చేసే బాధ్యత ను సవాల్ చేస్తూ బిసి సంక్షేమ సంఘ నేత ఆర్.కృష్ణయ్య హైకోర్టును ఆశ్రయించారు. ఈప్రజా ప్రయోజన వ్యాజ్యంపై హైకోర్టు ధర్మాసనం జస్టిస్ ఎస్.నంద ఏకసభ్య ధర్మాసనం విచారణ చేపట్టగా, సీనియర్ న్యాయవాది, మాజీ అడ్వకేట్ జనరల్ బి.ఎస్.ప్రసా ద్ పిటిషనర్ పక్షాన వాదనలను వినిపించారు. రిజర్వేషన్ల అమలుపై అధ్యయనం చేసే బాధ్యతను బిసి కమిషన్‌కు అప్పగించడం సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధమని పిటిషనర్ తరపు న్యా యవాది వాదించారు. 'ప్రజాప్రయోజన వ్యాజ్యంలో లేవనెత్తిన అంశాలను ధర్మాసనం సమర్థించింది. ఈ క్రమంలోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లు అమలు చేసేందుకు గా నూ

మిగతా 6లో..

## టిటిడికి కొత్త పాలకమండలి



అమరావతి : తిరుమల తి రుపతి దేవస్థానం (టీటీడీ) పాలక మండలి నూతన ఛైర్మన్‌గా టీవీ 5 అధినేత బీఆర్ నా యుడు నియమితులయ్యారు. 24 మంది స భ్యులతో టీటీడీ పాలకమండలి ఏర్పాటు కా నుంది. ఈ మేరకు టీటీడీ అధికారిక ప్రకట న విడుదల చేసింది. బోర్డులో తెలంగాణ నుంచి ఐదుగురికి స్థానం కల్పించగా తమిళనాడు నుంచి ఇద్దరు, కర్నాటక నుంచి ఇద్దరి కి చో టు కల్పించారు. కాగా జ్యోతుల నెహ్రూ (జగ్గంపేట ఎమ్మెల్యే), వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి (కోవూరు ఎమ్మెల్యే), ఎం.ఎస్ రాజు (మడకశిర ఎమ్మెల్యే), పనబాక లక్ష్మి (కేం ద్ర మా జీ మంత్రి), జాస్తి పూర్ణ సాంబశివరావు, నన్నూరి నర్సిరెడ్డి (తెలంగాణ), శ్రీసదాశివరావు నన్నపనేని కృష్ణమూర్తి ( తమిళనాడు), కోటేశ్వరరావు, మల్లెల రాజశేఖర్ గౌడ్, జంగా కృష్ణమూర్తి, దర్శన్. ఆర్. ఎన్ (కర్ణాటక), జస్టిస్ హెచ్ఎల్ దత్ (కర్ణాటక), శాంతారామ్, పి.రామ్మూర్తి (తమిళనాడు), జానకీ దేవి తమ్మిశెట్టి, బూంగునూ రు మహేందర్‌రెడ్డి (తెలంగాణ), అనుగోలు రంగశ్రీ(తెలంగాణ), బూరగాపు ఆనంద సాయి(తెలంగాణ), సుచిత్ర ఎల్ల(తెలంగాణ), నరేశ్‌కుమార్ ( కర్ణాటక), డా.అదిత్ దేశాయ్ (గుజరాత్) శ్రీసౌరబ్ హెచ్ బోరా (మహారాష్ట్ర) సభ్యులు గా నియమితులయ్యారు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు నూతన చైర్మన్ గా బొల్లినేని రాజగోపాల్ నాయుడు ( 72 సం) నియమితులయ్యారు. టీవీ5 చైర్మన్ గా ఇరు తెలుగు రాష్ట్రాలకు సుపరిచితులైన బిఆర్ నాయుడు స్వయంకృషి, పట్టుదల, ఆధ్యాత్మిక నిబద్ధతకూ ప్రతీక. మీడియా సంస్థ యజమానిగా, వ్యాపారవేత్తగా, సామాజిక కార్యకర్తగా, రాజకీయ స్పృహ ఉన్న పౌరుడిగా బీఆర్ నాయుడు సేవలను గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టిటిడి బోర్డు చైర్మన్ గా బిఆర్ నాయుడు నియామకాన్ని ఆమోదించి అభినందనలు తెలిపారు.

TIMES OF VARTHA (31-10-2024)MAD_times of varha main (13-2).qxd 10/31/2024 11:10 AM Page 2



## మాదకద్రవ్యాలను అరికట్టండి..



### అదనపు కలెక్టర్ అంకిత్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్

మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో అరికట్టాలని నిజామాబాద్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్ సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించిన మాదకద్రవ్యాల నిరోధం పై ముద్రించిన పోస్టర్లను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ బి. రాజశ్రీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ అంకిత్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ డ్రగ్స్, మాదకద్రవ్యాలు, కల్తీ కల్లు, అన్ని రకాల నార్కోటిక్స్ పై జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో, పాఠశాలల్లో, కళాశాలలో విస్తృతంగా అవగాహన కల్పిస్తూ మాధక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరించాలని, జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా మార్చడానికి సంబంధిత శాఖలైన పోలీసు, విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖలన్నింటిని సమన్వయ పరిచే బాధ్యత వైద్యశాఖ తీసుకోవాలని తెలియజేశారు. రోజురోజుకు మాదక ద్రవ్యాలకు, డ్రగ్స్ కు బానిసలు అవుతున్న యువత జీవితాల్లో మార్పు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి. రాజశ్రీ మాట్లాడుతూ అదనపు కలెక్టర్ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో పాఠశాలను, కళాశాలలో విస్తృతంగా అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అసంక్రమిక వ్యాధుల, మానసిక వ్యాధుల నియంత్రణ ప్రోగ్రాం అధికారులు వినీత్ రెడ్డి, రవితేజ, జిల్లా ఆరోగ్య విద్యా బోధకులు ఘన్పూర్ వెంకటేశ్వర్లు, స్వామి, సులోచన, ఎన్ సి డి కోఆర్డినేటర్ వెంకటేష్, హెచ్ ఈ ఓ నాగరాజు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో విద్యార్థులకు ఆత్మహత్యలే శరణ్యమా





### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్

### దీక్షను ప్రారంభించిన సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు

### సంఘీభావం తెలిపిన పెద్ది వెంకట రాములు, సుజాత

### పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ "ఫీజు దీక్ష"

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో విద్యార్థులకు ఆత్మహత్యలే శరణ్యమా అని భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక ధర్నా చౌక్ వద్ద ఈ జిల్లాకు సంబంధించిన గత మూడు సంవత్సరాలుగా బకాయి పడ్డ ఫీజు రియంబర్స్మెంట్ లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా చౌక్ లో నిర్వహించిన ఈ ఫీజు దీక్షకు జిల్లా అధ్యక్షురాలు దీపిక అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు ఈ దీక్షను ప్రారంభించి సంఘీభావం తెలిపారు. నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రాచకొండ విఘ్నేష్ మాట్లాడుతూ ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను విడుదల కాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని వారికి ఆత్మహత్యలు శరణ్యమా అన్నట్టుగా ప్రభుత్వం వ్యవహరించడం బాధాకరమని అవేదన వ్యక్తం చేశారు. దాంతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో అధికారంలోకి వచ్చిన వెంటనే ఫీజు బకాయిలను విడుదల చేస్తాం అని హామీ ఇచ్చినా ఇప్పటి వరకు పట్టించుకోకపోవడం దారుణం అని అన్నారు. ఈ రాష్ట్రంలో లిక్కర్ కు మంత్రి ఉండొచ్చుగానీ సమాజాన్ని మార్చే విద్యా వ్యవస్థకు మాత్రం మంత్రి లేకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. అదేవిధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మొటిక్ ఛార్జీలను రూ.3వేలకు పెంచాలని అన్నారు. అదే విధంగా సంక్షేమ హాస్టల్లో మౌళిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమవుతుందని అన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఎమ్మెల్యేల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. అదే విధంగా ఈ ఫీజు దీక్షను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెద్ది వెంకట్ రాములు ముగింపు పలికారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు దినేష్, వీణా, రాజు, వినీత్, అర్పిత, ప్రణయ్, సుజిత్, అరుణ్, నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డుకి ఇరువైపుల పిచ్చిమొక్కల తొలగింపు

టైమ్స్ ఆఫ్ వార్త –మాక్లూర్



రోడ్డుకి ఇరువైపులా పిచ్చిమొక్కలను కల్లడి గ్రామానికి చెందిన కల్లడి బి ఆర్ ఎస్ గ్రామాశాఖ అధ్యక్షులు సొంతే రమేష్ (చినరామ్) తనకున్న స్వంత బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో తొలిగించారు. కల్లడి గ్రామ సాయిబాబా మందిరం నుండి చిన్నపూర్ గ్రామం వరకు, కల్లడి నుండి గాలిబ్ నగర్ వరకు రోడ్డుకి ఇరివైపుల పిచ్చిమొక్కలు మొలిసి, వచ్చిపోయే వాహన చోదకులకు రోడ్డు సరిగా కనిపించక,ప్రమాదాలు సంబవించే సూచనలు యున్నందున,ఎవరికి ఎలాంటి ప్రమాదాలు జరుగకూడదనే ఉద్దేశంతో, స్పందించి, రోడ్డికి ఇరువైసిపుల మొలిసిన పనికిరాని మొక్కలను, బ్లేడ్ ట్రాక్టర్ సహాయముతో తొలగించారు.దీనితో ప్రజలు ఆయనను అభినందిస్తున్నారు.

## పాడి పరిశ్రమకు ప్రభుత్వం ఇతోధిక తోడ్పాటు









### రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సమాఖ్య చైర్మన్ అమిత్ రెడ్డి

### ఎమ్మెల్యే, కలెక్టర్లతో కలిసి సారంగాపూర్ విజయ డెయిరీ సందర్శన

### విజయ పాలనే వినియోగించాలని విజ్ఞప్తి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

పాడి రంగంపై ఆధారపడిన రైతులకు మేలు చేకూర్చాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పాడి పరిశ్రమకు ఇతోధికంగా తోడ్పాటును అందిస్తోందని తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి అన్నారు. మునుపెన్నడూ లేనివిధంగా ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి రూ.50 కోట్ల నిధులను విడుదల చేశారని, వీటికి అదనంగా మరో రూ.10 కోట్లను జతచేసి పాడి రైతుల పాత బకాయిలను చెల్లించడం జరిగిందని తెలిపారు. బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి చైర్మన్ అమిత్ రెడ్డి బుధవారం సారంగాపూర్ లోని విజయ పాల డెయిరీ కేంద్రాన్ని సందర్శించారు. పాల సేకరణ, విక్రయాల తీరు గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాల శీతలీకరణ ప్రక్రియను పరిశీలించి, పాడి రైతులతో భేటీ అయ్యి వారి సమస్యలను ఆలకించారు. ఈ సందర్భంగా సమాఖ్య చైర్మన్ అమిత్ రెడ్డి మాట్లాడుతూ.., ఆశించిన స్థాయిలో పాల విక్రయం జరగని కారణంగా విజయ డెయిరీకి పాలు సరఫరా చేస్తున్న రైతులకు బిల్లుల చెల్లింపులలో కొంత జాప్యం జరుగుతోందని అన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. పాడి పరిశ్రమకు బాసటగా నిలిచి పాడి రైతులను ఆదుకోవాలనే సంకల్పంతో ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. ఇందులో భాగంగానే జైళ్లు, ఆలయాలు, ఆసుపత్రులు, అంగన్వాడీ కేంద్రాలు తదితర వాటిలో విజయ డెయిరీ పాలనే వినియోగించాలని ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేయడంతో పాల విక్రయాలలో గణనీయంగా వృద్ధి ఏర్పడిందని అన్నారు. అయినప్పటికీ ఇంకనూ విజయ డెయిరీ పాల విక్రయాలు మరింతగా పెరగాల్సిన అవసరం ఉందని, అప్పుడే సంస్థ నష్టాలను అధిగమించి పాడి రైతులకు లాభాలు పంచగలుగుతుందని తెలిపారు. ఏమాత్రం కల్తీకి ఆస్కారం లేకుండా స్వచ్ఛతకు మారుపేరు అయిన విజయ డెయిరీ పాలనే అన్ని వర్గాల ప్రజలు విరివిగా వినియోగించేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని, ఈ దిశగా రైతు సంఘాల ప్రతినిధులు సైతం కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో ప్రతి రోజు విజయ డెయిరీ యూనిట్ల ద్వారా 4.40 లక్షల లీటర్ల పాలను సేకరిస్తుండగా, 3.20 లక్షల లీటర్ల పాల మాత్రమే అమ్మకం అవుతున్నాయని తెలిపారు. మిగులు పాలను మిల్క్ పౌడర్ గా, వెన్నగా మార్చేందుకు చిత్తూరు జిల్లాకు పంపించాల్సి వస్తుండడం వల్ల సంస్థపై ఆర్థిక భారం పడుతోందన్నారు. దీనికితోడు దేశంలోనే మరెక్కడా లేని విధంగా తెలంగాణాలో పాడి రైతులకు అత్యధిక ధర చెల్లించడం జరుగుతోందన్నారు. పొరుగునే ఉన్న మహారాష్ట్రలో లీటరు పాలకు అక్కడి ప్రభుత్వం కేవలం రూ.23 మాత్రమే ధర చెల్లిస్తోందని, తెలంగాణలో పాడి రైతులకు దాదాపు రెట్టింపు స్థాయిలో రూ.39 ధర అందిస్తున్నామని చైర్మన్ అమిత్ రెడ్డి వివరించారు. ఇలాంటి పరిస్థితుల్లోనూ పాడి రైతుల ప్రయోజనాలను కాపాడుతూ, వారికి లాభాలు అందించాలనే దిశగా సమాఖ్య కృషి చేస్తోందని, ప్రభుత్వ తోడ్పాటుతో త్వరలోనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పాడి పరిశ్రమకు నష్టాలను నివారిస్తూ, లాభాల బాటలో పయనింపజేసేందుకు ఎలాంటి చర్యలు చేపడితే బాగుంటుందో రైతు సంఘాలు కూడా ఆలోచనలు చేయాలని సూచించారు.

### 10 శాతం మాత్రమే విజయ డైరీ పాలను వినియోగిస్తున్నారు..

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ.., జిల్లాలో వినియోగం అవుతున్న పాలలో కేవలం పది శాతం మాత్రమే విజయ డెయిరీ పాలను వినియోగిస్తున్నారని అన్నారు. పాడి రైతులు తోడ్పాటును అందిస్తే ఈ సంస్థ నష్టాలను అధిగమించి, లాభాలు పంచగలుగుతుందని సూచించారు. ముల్కనూరులో రైతులు సమాఖ్యగా ఏర్పడి సమిష్టి కృషితో సత్ఫలితాలు సాధించారని, అదే స్ఫూర్తితో జిల్లాలోని పాడి రైతులు కూడా కృషి చేయాలని హితవు పలికారు. ముఖ్యంగా విజయ డెయిరీ పాలు స్వచ్ఛతకు మారుపేరు అనే విషయాన్ని ప్రజలకు తెలియజేస్తూ వారిలో నమ్మకాన్ని పెంపొందించాలని, తద్వారా విక్రయాలు గణనీయంగా పెరిగేలా చొరవ చూపాలన్నారు. విజయ డెయిరీ సంస్థ అభివృద్ధికి జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. కాగా, పాల వినియోగం జరిగే అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో విజయ డెయిరీ పాలనే వినియోగించాలని శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి సూచించారు. విజయ డెయిరీ సంస్థ ఇబ్బందులను అధిగమించేలా ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. స్వేచ్ఛా విఫణిలో విక్రయించే పాలలో కల్తీ జరుగుతున్న ఉదంతాలు అనేకం వెలుగు చూస్తున్నాయని, పిల్లల అనారోగ్యాలకు కల్తీ కారణమవుతోందని ఆందోళన వెలిబుచ్చారు. కల్తీకి అవకాశం లేకుండా శుద్ధమైన విజయ పాలను పాలను ప్రజలు వినియోగిస్తూ పాడి రైతుల అభ్యున్నతికి దోహదపడాలని పిలుపునిచ్చారు. వీరి వెంట రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, సారంగాపూర్ విజయ డెయిరీ యూనిట్ ఉప సంచాలకులు నాగేశ్వర్ రావు, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు జగన్నాథ చారి, పాడి రైతుల సంఘం ప్రతినిధులు సురేష్, తిరుపతి రెడ్డి ఉన్నారు.

## నాణ్యతతో పాటు వేగవంతంగా పనులను పూర్తి చేయాలి





### గెలిచి పది నెలలు అవుతున్నా రావాల్సిన నిధులు నేటికీ రాలేదు

### సిసి రోడ్, డ్రైనేజీ పనుల భూమి పూజలో ఎమ్మెల్యే ధన్పాల్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

సీసీ రోడ్, డ్రైనేజీ పనులు నాణ్యతతో పాటు త్వరతగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా సంబంధిత కాంట్రాక్టర్లను, అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం పరిధిలోని 27వ డివిజన్ ఆనంద్ నగర్, 9వ డివిజన్ ఓల్డ్ నాగారం, 41వ డివిజన్ చంద్రశేఖర్ కాలనీ చౌరస్తాలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు మేయర్ నీతు కిరణ్ తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు జనరల్ ఫండ్ ధ్వారా ప్రతి డివిజన్ కు పదిలక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. అందులో భాగంగా నగరంలో పలు డివిజన్లలో అభివృద్ధి కార్యక్రమాలు సీసీ రోడ్, డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామన్నారు. సీసీ రోడ్, డ్రైనేజ్ నిర్మాణ పనులు నాణ్యతతో ఎటువంటి జాప్యం లేకుండా త్వరతగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లను, అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా నియోజకవర్గం అభివృద్ధి కొరకు తగిన నిధులు మంజూరు చేయాలనీ ఇంచార్జ్ మంత్రి జూపల్లికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు. నగర అభివృద్ధికి రూ.100 కోట్లు ప్రతేక నిధులు విడుదల చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గెలిచి పదినెలలు గడుస్తున్న ఎమ్మెల్యేగా తనకు రావలిసిన సొంత నిధులు కూడా రాలేదని అన్నారు. వెంటనే వాటిని కూడా విడుదల చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వెల్డింగ్ నారాయణ, సాయి వర్ధన్, బుర్గుల ఇందిర, వినోద్, బిజెపి నాయకులు లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మూఢనమ్మకాలు అనే రెండు అంశాలను తొలగించాలి



### నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

### ఏబీవీపీ ఆధ్వర్యంలో డీఈఓ కు వినతి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

బాలోత్సవం పేరిట నిర్వహిస్తున్న వ్యాసరచన పోటీల్లోని ఉత్సవం ధ్వని కాలుష్యం, మూఢనమ్మకాలు అనే రెండు విషయాలను తొలగించాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఇందూర్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇద్దర్ విభాగ్ కన్వీనర్ కైరి శశిధర్ మాట్లాడుతూ.. ఇందూర్ నగరంలోని అన్ని స్కూళ్ల విద్యార్థులకు బాలోత్సవం పేరిట వ్యాసరచన పోటీలు ప్రెసిడెన్సీ పాఠశాలలో నిర్వహిస్తున్నారని, దీనిలో భాగంగా ఉత్సవం ధ్వని కాలుష్యం, మూఢనమ్మకాలు అనే రెండు పాయింట్లు విద్యార్థుల మీద రుద్ది భారతదేశ సాంస్కృతిని దెబ్బతీసే విధంగా విద్యార్థులను దేశ విద్రోహ శక్తులుగా మార్చడానికి ప్రయత్నం జరుగుతుందన్నారు. కాబట్టి దీన్ని ఏబీవీపి దీన్ని తీవ్రంగా ఖండిస్తుందని, వెంటనే ఈ కార్యక్రమం నుంచి ఈ రెండు విషయాలను వెంటనే తొలగించాలి ఏబీవీపీ డిమాండ్ చేసింది. అదేవిధంగా నిజామాబాద్ నగరంలో అమ్మా వెంచర్ లో ఉన్న నిషిత పాఠశాలకు పర్మిషన్ లేకుండా తరగతులు నిర్వహిస్తున్నారని, భవన నిర్మాణం జరుగుతున్నప్పటికీ తరగతులు నిర్వహించడం సరి కాదన్నారు. విద్యార్థులకు అనుకోని ప్రమాదం జరిగితే ఎవరి బాధ్యత అని, దీనిపైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతోపాటు శ్రీనగర్ కాలనీలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలకు 8, 9, 10 తరగతిలో అనుమతి లేకుండా నడిపిస్తున్నారనీ, ఉదయం 7:30 నుంచి రాత్రి 7:30 వరకు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తూ ప్రభుత్వ నిబంధనకు వ్యతిరేకంగా పాఠశాల నడిపిస్తున్నారన్నారు. దీనిపైన వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇక ఆర్మూర్ లో ఉన్నటువంటి శ్రీ చైతన్య పాఠశాలకు బిల్డింగ్ పర్మిషన్ లేకుండా అప్పటికీ తరగతులు నడిపిస్తు విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని ఆరోపించారు. ఈ శ్రీ చైతన్య పాఠశాల పైన వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శనం ప్రవీణ్, గోపి, గణేష్, మహేష్, దుర్గా దాస్ తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (31-10-2024)MAD_times of varha main (13-2).qxd 10/31/2024 11:10 AM Page 3



# విద్యుత్ చార్జీలను మోపకుండా చేసిన ఈఆర్‌సికి ప్రత్యేక ధన్యవాదాలు





**ఈ విజయంలో కేటీఆర్, మాజీ మంత్రుల ఘనతకు కృతజ్ఞతలు**

**విలేకరుల సమావేశంలో మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి**

**పార్టీ కార్యాలయ ప్రాంగణంలో కేసీఆర్‌కు పాలాభిషేకం, సంబరాలు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సుమారు రూ.18,500 కోట్ల భారీ విద్యుత్ చార్జీలను ప్రజలపై మోపకుండా చేసిన ఈ ఆర్ సి కి భారత రాష్ట్ర సమితి పార్టీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ మాజీ చైర్మన్ సి. హెచ్. ప్రభాకర్ రెడ్డి అన్నారు. పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా సూచనల మేరకు జిల్లా పార్టీ కార్యాలయ ప్రాంగణంలో సంబరాలు జరుపుకున్నారు.

**నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ పరిధిలో**

తెలంగాణ రాష్ట్ర ప్రజలపై రూ.18,500/- కోట్ల విద్యుత్ చార్జీల భారం పడకుండా అడ్డుకుని ప్రధాన ప్రతిపక్షం అయిన మన బీ ఆర్ ఎస్ పార్టీ పబ్లిక్ హియరింగ్ లో పాల్గొని దీనిపై ఈఆర్‌సి ని ఒప్పించి విజయం సాధించినందుకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ముందుగా సమావేశం నిర్వహించి మిఠాయిలు పంచుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం పాలాభిషేకం చేసి టపాసులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలపై భారీ విద్యుత్ చార్జీలు మోపకుండా ఈ ఆర్ సి కి కు భారత రాష్ట్ర సమితి పార్టీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అన్నారు. ఇందులో భాగంగా రూ.18,500 కోట్ల విద్యుత్ భారాన్ని ప్రజలపై పడకుండా ఆపడంలో విజయం సాధించిన భారత రాష్ట్ర సమితి రథసారథి గా ఉన్న కేటీఆర్, మాజీ మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. డిస్కాం ద్వారా గత పది నెలల్లో రూ.18,500/- కోట్ల భారాన్ని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మొదలపై మోపాలని చేస్తే ప్రధాన ప్రతిపక్షమైన మా పార్టీ వాటికి వ్యతిరేకంగా పబ్లిక్ హియరింగ్ లో పాల్గొని ఈఆర్‌సిని ఒప్పించి విజయం సాధించిందన్నారు. అంతేకాకుండా ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల గొంతుకను ఇ ఆర్ సి ముందు వినిపించిన ఈ సందర్భం చరిత్రలో ఇది చారిత్రాత్మకం అన్నారు. కెసిఆర్ విద్యుత్ రంగంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారు.. మాజీ జడ్పీ చైర్మన్ విట్టల్ రావు అనంతరం మాజీ జడ్పీ చైర్మన్ డి. విట్టల్ రావు మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలలో కేసీఆర్ విద్యుత్ రంగంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి ఎంత ఖర్చుకైనా వెనుకాడకుండా కరెంటు ప్రజలకు జీవనాడిగా ముందు కెళ్లారన్నారు. ప్రజలకు 24 గంటల నాణ్యమైన కరెంట్ సరఫరా చేసిన ప్రభుత్వం మా బీఆర్ఎస్ ప్రభుత్వం అని ధీమా వ్యక్తం చేశారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంటు, పరిశ్రమలకు నిరంతర కరెంటు ఇవ్వడం వలన మన రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తి నాలుగు రేట్లు పెరిగిందన్నారు. అంతేకాకుండా పరిశ్రమలలో యువతకు ఉద్యోగ అవకాశాలు లభించాయన్నారు. తెలంగాణను అన్ని విధాలుగా అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిన మా నాయకుడు కేసీఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రామ్ కిషన్ రావు, నగర అధ్యక్షుడు సిర్ప రాజు, సుధాం రవిచందర్, దండు శేఖర్, సత్యాప్రకష్, ఎనగందుల మురళి, నవేద్ ఇక్బాల్, నీలగిరి రాజు, గంగమని, మీసాల శంకర్, మాకు రవి, ఎండల ప్రసాద్, అగ్గు సంతోష్, మెతుకు శివ కుమార్, రమేష్, తెలంగాణ శంకర్, శేఖర్ రాజు, ఫయీం ఖురేషి, మతీన్, అనిల్, సాదిక్ తదితరులు పాల్గొని జిల్లా పార్టీ కార్యాలయంలో సంబురాలు జరుపుకున్నారు.

# సర్వీస్ లో రిమార్క్ లేకుండా విరమణ పొందడం గొప్ప విషయం

**అదనపు డిసిపి (అడ్మిన్) బీ. కోటేశ్వరరావు**

**ఏఆర్ ఎస్ఐ లు లింగన్న, స్టీవెన్ ఎడ్విన్ లకు ఘనంగా వీడ్కోలు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్



పోలీసు శాఖలో పనిచేస్తున్న సిబ్బంది ఎంతో పని ఒత్తిడితో విధులు నిర్వహిస్తూ ఎలాంటి రిమా ర్కు లేకుండా పదవి విరమణ పొందడం చాలా గొప్ప విషయమని నిజామాబాద్ అదనపు డీసీపీ అడ్మిన్ బి. కోటేశ్వరరావు అన్నారు. నిజామాబాద్ పోలీస్ శాఖలో అక్టోబర్ 31న పదవి విరమణ పొందిన, స్వచ్ఛంద పదవి విరమణ చేసినవారికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు పలికారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భాగంగా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏ ఆర్ ఎస్ ఐ గా 40 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న జి. లింగన్న, ఎ.ఆర్. ఎస్.ఐ గా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో 39 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకుని స్వచ్ఛంద పదవి విరమణ పొందిన బండి స్టీవెన్ ఎడ్విన్ వీరికి శాలువలతో సత్కరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ సర్టిఫికేట్, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ అదనపు డి.సి.పి కోటేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పక ఉంటుందని మీరు పోలీసు శాఖకు కు చేసిన సేవలు ఎంతో ఘననీయమని ప్రశంసించారు. పదవి విరమణ అనంతరము మీకు ఎలాంటి అవసరం వచ్చినా ఎల్లవేళల సహాయపడుతామని అన్నారు. అదేవిధంగా మీ కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని, మీ పిల్లల భవిష్యత్తు భాగుండాలని ఆకాంక్షించారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో అదనపు పోలీస్ కమీషనర్ (లా అండ్ ఆర్డర్) బస్వారెడ్డి, అదనపు పోలీస్ కమీషనర్ (ఎ.ఆర్) శంకర్ నాయక్, ఆర్మూడ్ రిజర్వు ఎ.సి.పి నాగయ్య, పోలీస్ కార్యాలయం ఆఫీస్ సూపరింటెండెంట్లు శంకర్, బషీర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, రిజర్వు ఇన్స్ పెక్టర్స్, పదవి విరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# హ్యాండ్ బాల్ టోర్నమెంట్ నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయం




**జిల్లా పేట సంఘం అధ్యక్షుడు విద్యాసాగర్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించడంలో భాగంగా హ్యాండ్ బాల్ క్రీడాంశంలో పలు విధాలుగా టోర్నమెంట్లు నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయమని జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు టి. విద్యాసాగర్ రెడ్డి అన్నారు. ఆలూరు మండలంలోని కల్లెడ జిల్లా పరిషత్ హై స్కూల్లో నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గంగ మోహన్ చక్రు, పింజ సురేందర్, కోశాధికారి రాజేశ్వర్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాలికల జిల్లా జట్టు ఎంపికల ప్రక్రియ జరిగింది. పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పేట సంఘం అధ్యక్షుడు విద్యాసాగర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను ఆసక్తి ఉన్న క్రీడాంశంలో ప్రోత్సహించేందుకు ఇటువంటి పోటీలు ఎంతో దోహదపడతాయన్నారు. జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ బాధ్యులు తమ వంతు బాధ్యతగా కృషి చేస్తూ క్రీడను మరింత ప్రాచుర్యం చేయడం గమనార్హం అన్నారు. ఇందులో పాల్గొనే క్రీడాకారులు సైతం ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని అంచలంచెలుగా ఎదుగుతూ ప్రత్యేక గుర్తింపు సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. అయితే ఈ ఎంపికలకు నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పాల్గొన్న క్రీడాకారులను జట్లుగా విభజించి పోటీలో నిర్వహించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. ఎంపికైన జిల్లా జట్టు నవంబర్ 2 నుంచి 4 వరకు అదిలాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాలికల హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో ప్రాతినిధ్యం వహించనున్నట్లు కార్యదర్శి సురేందర్ తెలిపారు. అదేవిధంగా ఎంపికైన క్రీడాకారులు నవంబర్ 1న మధ్యాహ్నం మూడు గంటలకు ఆర్మూర్ బస్టాండ్ లో పిఈటి అనూషకు రిపోర్ట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హార్వర్డ్ పార్క్ స్కూల్ కరస్పాండెంట్ బాబురావు, ఫిజికల్ డైరెక్టర్లు సునీత, సదమస్తుల రమణ, మాధురి, అజ్మత్ ఖాన్, రజిత, అనూష, సంజీవ్, సీనియర్ హ్యాండ్ బాల్ క్రీడాకారులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జెండాను ఆవిష్కరించి ప్రారంభించిన నాయకులు ఓమయ్య, సుధాకర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ముందు ఏఐటియుసి 105వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య ప్రారంభించారు. నేడు, రేపు ఈ వేడుకలు ఏఐటియుసి అనుబంధరంగాల కార్యాలయాల ముందు నాయకులు జెండాలు ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవ జరపాలని ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నాయకులను కోరారు. ఈ సందర్భంగా ఆస్పత్రి ఎంప్లాయిస్ యూనియన్, మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వర్కర్స్ యూనియన్, రిటైల్ కూరగాయల అమ్మకందారులు, రైస్ మిల్ ఆపరేటర్ల యూనియన్, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్, సివిల్ సప్లై కార్పొరేషన్ హమాలీ యూనియన్ కార్యాలయాల వద్ద ఏఐటీయూసీ జెండాలను వై. ఓమయ్య, మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఏఐటియుసి జెండాను పి. సుధాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వై. ఓమయ్య మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న ఏఐటియుసి ఆవిర్భావం జరిగిందని, ఆనాడు భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పోరాటం నిర్వహించిన ఏకైక కార్మిక సంఘం ఏఐటియుసి అని, బ్రిటిష్ కాలంలోనే కార్మికులకు పిఎఫ్, గ్రాడ్యుటి చట్టాలను తీసుకువచ్చిందని, నాటి నుంచి నేటి వరకు కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి గత పాలనలో కార్మికులు పోరాడి సాగించుకున్న 29 చట్టాలను రద్దుచేసి 4 కోడ్ లుగా మార్చడం కార్మికుల హక్కులను కాలరాయడమేనని అన్నారు. ఇప్పటికైనా కార్మిక చట్టాలను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో ఉద్యోగ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు పి. నర్సింగరావు, జిల్లా ఉపాధ్యక్షుడు టి. చక్రపాణి, పి. హనుమన్లు, జిల్లా నాయకులు రాధా కుమార్, భానుచందర్, ప్రసాద్, పరశురామ్, అనిల్, సాయిలు ఏఐటీయూసీ అనుబంధ రంగాల యూనియన్ కార్యాలయాల వద్ద జరిగిన జెండా ఆవిష్కరణలలో సంబంధిత యూనియన్ నాయకులు పాల్గొన్నారు

# శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు తమ ప్రాణాలు లెక్కచేయరు : ఎస్సై వంశీకృష్ణరెడ్డి




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తిస్తుంటారని,ప్రపంచమంతా నిద్రపోతున్నా తాను మాత్రమే మేల్కొని డ్యూటీ చేసేది ఒక్క పోలీసు మాత్రమే అని ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణ రెడ్డి అన్నారు.బుధవారం ఎడపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా నిజామాబాద్ పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... కుటుంబాన్ని, పండగలు పబ్బాలను సైతం త్యజించి ప్రజల కోసం పనిచేసే రక్షక భటుల సేవలు అనిర్వచనీ యమన్నారు.ఒక్కోసారి ప్రాణాలను సైతం పణంగా పెట్టాల్సి వస్తుందని తెలిసినా వెనుకడుగు వేయని ధీరులు పోలీసులు అని అన్నారు. అసలు పోలీసులు లేని వ్యవస్థను ఊహించలేమన్నారు. ప్రజల రక్షణ కోసం పనిచేస్తూ విధి నిర్వహణలో ఎందరో అమరులైన సంఘటనలు ఉన్నాయని అందుకే పోలీసు అమరవీరుల సంస్మరణ దినం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈమేరకు కళా బృందం ఆన్లైన్ మోసాలు గురించి అప్రమత్తంగా ఉండాలని వివరించారు,1930టోల్ ఫ్రీ నెంబరుకు సమాచారం అందించాలన్నారు .యువత గంజాయి,మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ప్రతీద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ బరువు కాదు బాధ్యత అని గుర్తించాలన్నారు. ప్రతీ ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాలని నివారించాలని సూచించారు.మహిళల భద్రత కోసం రక్షణగా నిజామాబాద్ షీ టీమ్ రక్షణ కల్పిస్తుం దన్నారు.మొబైల్ ఫోన్ దొంగిలించిన, పోగొట్టుకున్న సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ రికవరి చేయడం జరుగుతుందని తెలిపారు.మూఢ నమ్మకాలు నమ్మవద్దు - మంత్ర తంత్రాలు పారద్రోలాలని నినదించారు.ప్రతి గ్రామంలో సీసీ కెమేరాలు ఏర్పాటు చేసుకోవాలని సీసీ కెమెరాలు వల్ల గ్రామం సురక్షితంగా ఉంటుందని, ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమన్నారు.నకిలీ ఏజెంట్ల మాయమాటలు, లేనిపోని ఆశలు, అత్యశలు చూపించి నిరుద్యోగులకు మోసం చేస్తున్నారని ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు.సమాజంలో జరుగతున్న నేరాలు,చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు, పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# వ్యాయామ ఉపాధ్యాయుడు సురేందర్‌కు సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్




నిజామాబాదు నగరంలోని శివాజీ నగర్ శ్రీ నూతన వైశ్య ఉన్నత ఎయిడెడ్ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయునిగా పని చేసిన సురేందర్ పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయనకు పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రధాన ఉపాధ్యాయుడు కే. బుచ్చయ్యతో పాటు ఉపాద్యాయులు సురేందర్ కు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఇదే పాఠశాలలో ఇరవై అరేళ్లుగా డ్రాయింగ్ మాస్టర్ గా కొనసాగుతున్న వై. శ్రీనివాస్ తన స్వహస్తాలతో సురేందర్ రూపాన్ని క్యాన్వస్ బోర్డుపై చిత్రించిన ఫోటోను బహుకరించారు.

# జాతీయస్థాయి యోగా పోటీలలో అన్షుల్



**6వ స్థానంలో శిక్షకురాలు రజిత**

**సత్కరించిన వ్యవస్థాపకురాలు డాక్టర్ అమృతలత**


టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

జాతీయస్థాయి యోగా చాంపియన్షిప్ లో విజయ్ హై స్కూల్ విద్యార్థి ఎం. అన్షుల్ ప్రాతినిధ్యం వహించినట్లు కరస్పాండెంట్ వి. ప్రభాదేవి తెలిపారు. యోగ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 24 నుంచి 27 వరకు హిమాచల్ ప్రదేశ్ లోని ఇందిరాగాంధీ స్టేడియంలో 2024 - 25 యోగ స్పోర్ట్స్ చాంపియన్షిప్ నిర్వహించారు. ఈ పోటీలలో సుమారు 26 రాష్ట్రాలకు చెందిన యోగ సాధకులు పాల్గొన్నారు. అందులో విజయ హై స్కూల్ విద్యార్థి అన్షుల్ సబ్ జూనియర్ బాలుర విభాగంలో ప్రాతినిధ్యం వహించి ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. అదేవిధంగా 35 ఏళ్ల పై విభాగంలో ప్రాతినిధ్యం వహించిన శిక్షకురాలు రజిత 6వ స్థానాన్ని దక్కించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విజయ్ హై స్కూల్ వ్యవస్థాపకురాలు డాక్టర్ అమృతలత వారిని ఘనంగా సత్కరించారు.

TIMES OF VARTHA (31-10-2024)MAD_times of varha main (13-2).qxd 10/31/2024 11:10 AM Page 4



## బీసీ రాజ్యాధికారమే లక్ష్యంగా రాష్ట్ర ఉపాధ్యక్షుని నక్కరాజు ముదిరాజుని నియమించాం




### టి ఎస్ సివి రాష్ట్ర అధ్యక్షులు నర్రి స్వా సామి కురుమ

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్

తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్రస్థాయి కార్యకర్తల సమావేశం తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కంటెస్టెంట్ ఎంపీ అభ్యర్థి చౌటుప్పల్ కోర్ట్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సామాజిక చైతన్య వేదికను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడంలో భాగంగా గ్రామం రామయనపేట ,మండలం రామాయంపేట జిల్లా: మెదక్ నక్కరాజు ముదిరాజ్ నీ తెలంగాణ సామాజిక చైతన్య వేదిక యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా నియమిస్తున్నట్లు ప్రకటిస్తూ నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది కాబట్టి నక్క రాజు ముదిరాజ్ ఈ సంస్థకు విశేషమైన సేవలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా టి ఎస్‌సివి విస్తరించడం కోసం కృషి చేస్తూ బీసీ రాజ్యాధికారం దిశగా కృషి చేయాలని తెలియజేశారు. బాధ్యతలు స్వీకరించిన నక్క రాజు ముదిరాజ్ మాట్లాడుతూ నర్రి స్వామి,కి రాష్ట్ర కార్యాలయంలో లో జరిగిన విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశానికి ఘన స్వాగతం పలుకుతూ శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నాకు టీఎస్సివి రాష్ట్ర ఉపాధ్యక్షునిగా బాధ్యతలని అప్పగించినందుకు నర్రి స్వామి,కి హృదయపూర్వక ధన్యవాదాములు నా శక్తి వంచన లేకుండా సంస్థ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు,అనిమల శ్రీరాము,ముసం చంద్రశేఖర్,రామ ప్రతిజ్ఞ చారి, తెలంగాణ సామాజిక చైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడు నక్క శ్రీను, శ్రీరామ్ నరసింహ,జగన్, ,తదితరులు పాల్గొన్నారు.

## ప్లేడే, పీహెచ్డీ లపై ఆంక్షలు ఎత్తివేయాలి

### బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

సింగరేణిలో పనిచేస్తున్న పారామెడికల్ అత్యవసర సిబ్బంది, ఏరియా ఆసుపత్రి కార్మికులకు ప్లే డే, పిహెచ్డి లపై ఆంక్షలు లేకుండా, ఆంక్షలు ఎత్తివేయాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం (బిఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన ఏరియా ముఖ్య కార్యకర్తల సమావేశానికి అయిన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న పారామెడికల్ ఆసుపత్రి సిబ్బందికి ఆంక్షలు లేకుండా ప్లేడే, పిహెచ్డీ లు కల్పించేందుకు గతంలో ఉన్న పద్ధతిని కొనసాగించాలని, ఎన్ -1 అని కార్మిక వ్యతిరేక ఉత్తర్వులు జారీ చేసిన యాజమాన్యం ఆ ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి అత్యవసర సిబ్బందిగా విధులు నిర్వహించి, అనేకమంది కార్మికులను, కార్మిక కుటుంబాలను కాపాడిన వైద్య సిబ్బందికి ఆంక్షలు విధించి, అత్యవసర సర్వీసులకు ఆటంకం కలిగిస్తూ, ప్రాణాలతో చెలగాటమాడుతున్న యాజమాన్యం ఇప్పటికైనా స్పందించి, గతంలో ఉన్న పద్ధతిని కొనసాగించుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పారామెడికల్ సిబ్బంది సమస్యలపై దీర్ఘకాలిక ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. గని ప్రమాదాలలో గాయపడి కార్మికులకు వైద్యం అందించేందుకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న కార్మికులకు సరైన వైద్యం అందించుటకు, సిబ్బంది లేక అనేక అవస్థలు పడుతున్న పారామెడికల్ సిబ్బందికి సేవలు అందించుటకు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షుడు డొనికెల రమేష్, ఏరియా కార్యదర్శి గుర్రం ప్రదీప్ కుమార్, నాయకులు శెట్టి వీరన్న, అచ్చ ప్రదీప్ కుమార్, మంద రజినీకాంత్, చంద్రగిరి శ్రీనివాస్, మాసాడి రవీందర్ లు పాల్గొన్నారు.

## దేశం ప్రజలకు కల్పించిన గొప్ప ఆయుధం ఓటు హక్కు



### ట్రస్మా ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

ఓటు హక్కు దేశం ప్రజలకు కల్పించిన గొప్ప అవకాశం, ఆయుధం అని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు దామెర్ల సిద్ధయ్య తెలిపారు. పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో బుధవారం ట్రస్మా మండల కమిటీ ఆధ్వర్యంలో పట్టణ మార్కెట్ కమిటీ సహకారంతో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిద్ధయ్య మాట్లాడుతూ, ఓటరు నమోదు కార్యక్రమం అక్టోబర్ 30 నుండి నవంబర్ 5 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకునేవారు తప్పనిసరిగా నవంబర్ 6 2021 కంటే ముందే గ్రాడ్యుయేట్ ఉత్తీర్ణత కలిగి ఉండాలని సూచించారు. గతంలో ఓటర్ నమోదు చేసుకున్నవారు సైతం మరల తప్పకుండా దరఖాస్తు చేసుకోవాలని, లేనిపక్షంలో వారు తమ ఓటు హక్కును కోల్పోతారని తెలిపారు. ఓటు హక్కు నమోదు చేసుకునేవారు తమ ఆధార్ కార్డు, డిగ్రీ మెమో లేదా ప్రొవిజనల్ సర్టిఫికెట్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో జిరాక్స్ లు, ఆధార్ లింక్ అయిన మొబైల్ నెంబర్ లతో నవంబర్ 6లోపు ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. యువత పట్టభద్రులు అందరూ ఓటు నమోదు చేసుకోవాలన్నారు. పట్టభద్రులైన అందరూ చట్టసభలోకి అర్హులైన వారిని ఎన్నుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా కోశాధికారి ఉదారి చంద్రమోహన్ గౌడ్, రాష్ట్ర జాయింట్ కార్యదర్శి రామ్ వేణు, మండల అధ్యక్షుడు ఉప్పలయ్య, గౌరవ అధ్యక్షుడు పోలు శ్రీనివాస్, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు తమ్మిశెట్టి విజయ్, మార్కెట్ కమిటీ సభ్యులు ట్రస్మా నాయకులు పి వెంకటేశ్వరరావు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, యువతీ యువకులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక దృఢత్వం మానసిక ఉల్లాసం



### నియర్ బై ఏరియా హాకీ విజేత మందమర్రి

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

క్రీడాలతో శారీరక దృఢత్వం మానసిక ఉల్లాసం కలుగుతుందని ఏరియా స్టోర్స్ ఎస్ఈ పైడిశ్వర్, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ లు తెలిపారు. పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో బుధవారం వర్క్స్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (డబ్ల్యుపిఎస్ అండ్ జిఏ) ఆధ్వర్యంలో 60వ వార్షిక క్రీడలలో భాగంగా నిర్వహించిన నియర్ బై ఏరియా హాకీ టోర్నమెంట్‌కు వారు ముఖ్య అతిథులుగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ లో విజేతగా మందమర్రి గ్రూప్, రన్నర్ గా బెల్లంపల్లి గ్రూప్ లు నిలిచాయి. ఈ సందర్భంగా పైడీశ్వర్, శైలేంద్ర సత్యనారాయణ లు మాట్లాడుతూ, సింగరేణి సిఎండి బలరాం నాయక్ ఆదేశాల మేరకు సింగరేణి ఉద్యోగులకు ప్రతి ఏటా క్రీడలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు, కళాకారులు కోల్ ఇండియా స్థాయిలో ప్రతి సంవత్సరం ఎన్నో బహుమతులు సాధించి, సింగరేణికి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్నారని తెలిపారు. సీనియర్ క్రీడాకారులు, సింగరేణిలో పనిచేస్తున్న యువ ఉద్యోగులను క్రీడల వైపు ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రీడల గౌరవ కార్యదర్శి కార్తీక్, ఏఐటియుసి బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, సీనియర్ నాయకులు కంది శ్రీనివాస్, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ అశోక్, బానయ్య, గాండ్ల సంపత్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ఎస్ శివకృష్ణ, జనరల్ కెప్టెన్ శాఖ శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఎల్లప్పుడూ కార్మికులకు అండగా ఏఐటీయూసీ

### ఘనంగా ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

ఏఐటియుసి యూనియన్ ఎల్లప్పుడూ కార్మికులు అండగా ఉంటుందని యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ తెలిపారు. బుధవారం పట్టణంలో ఏఐటియుసి 105వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా ఏరియాలోని అన్ని గనులు, విభాగాలలో యూనియన్ బ్రాంచ్ నాయకులు, పిట్ కార్యదర్శులు యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ, ఏఐటియుసి 105 సంవత్సరాలుగా కార్మికుల హక్కుల సాధనకు, సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతుందని, కార్మిక వర్గ శ్రేయస్సుకై ఎందరో యూనియన్ నాయకులు తమ ప్రాణాలను త్యాగం చేసి, ఎన్నో హక్కులు సాధించి పెట్టారని తెలిపారు. యువత సైతం యూనియన్ బలోపేతానికి కృషిచేసి, బావితరాల వారికి హక్కులు సాధించి పెట్టాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఏరియాలోని కేకే 5 గని పై నిర్వహించిన కార్యక్రమంలో గని మేనేజర్ ప్రదీప్ తో కలిసి 109మంది బదిలీ వర్కర్ ఉద్యోగులకు జనరల్ మజ్దూర్ పదోన్నతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, నాయకులు పెద్దపల్లి బానయ్య, టేకుమట్ల తిరుపతి, పిట్ కార్యదర్శులు గాండ్ల సంపత్, సిహెచ్చి శర్మ, కలువల శ్రీనివాస్, కుమార్, ఓదేలు, మేకల సంతు, పంగ చంద్రశేఖర్, రాజేశం, వేణు, భూమయ్య, కాసం సమ్మయ్య, కొండయ్య, చందు, భగవాన్ రెడ్డి లు పాల్గొన్నారు.




## రైతులు పండించిన అన్ని పంటలకు బోనస్ ఇవ్వాలి




### ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన అఖిల భారత రైతుకులి ప్రధాన కార్యదర్శి

టైమ్స్ ఆఫ్ వార్త- మాక్లూర్

రైతులు పండించి అన్నిరకాల పంటలకు బోనస్ ఇవ్వాలని అఖిలభారత రైతుకూలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అంతేకాకుండా వరిపంటలు కోసి 20 రోజులైనా పూర్తిస్థాయిలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని, దీని వలన రైతులు దళారులను నమ్మి మోసపోతున్నారని అన్నారు. ఈ విషయమై మాక్లూర్ డిటి కి వినతిపత్రం అందించారు.

## గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కలుపు నివారణ మందు



టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బోనకల్ టు ఖమ్మం ప్రధాన రహదారిపై మరియు నాగులవంచ బస్టాండ్ పరిసర ప్రాంతాలలో గ్రామపంచాయతీ కార్యదర్శి బుద్దే చిరంజీవి ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది కలుపు నివారణ మందును స్ప్రే చేసినారు.

## విజయవంతమైన ఫిజియోథెరపీ వైద్య శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని



చింతకాని మండల పరిధిలోని ప్రత్యేక అవసరాలు గల వివిధ రకముల శారీరక వైకల్యములు, పాక్షిక పక్షవాతం (సెరిబ్రల్ పాల్సి) వంటి సమస్యలతో బాధపడుతున్న చిన్నారులకు లచ్చగూడెం హై స్కూల్ ఆవరణలో ఉన్న దివ్యాంగ బాల బాలికల భవిత కేంద్రంలో ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. దీనికి గాను చింతకాని మండల పరిధిలోని వివిధ గ్రామముల నుండి వివిధ రకములైన శారీరక వైకల్యములతో బాధపడుతున్న బాలబాలికలు వారి తల్లిదండ్రులతో హాజరయ్యారు, ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ డాక్టర్ జి వసంత, భవితా కేంద్రం నిర్వాహకులు కేఎస్ కృష్ణారావు ఐఆర్పి, భూక్యాదస్లి ఐఆర్పి , భవిత కేంద్రం కేర్ గివింగ్ వాలంటీర్ లలిత కుమారి,పాల్గొన్నారు

## ఇందిరా డైరీ కార్యాచరణ చేపట్టాలి

### తెలంగాణ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ ప్రొఫెసర్ స్టీవెన్ నిల్, సుభాష్ చంద్రబోస్






టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

ఇందిరా డైరీ కార్యాచరణ చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ ప్రొఫెసర్స్ స్టీవెన్ నిల్, సుభాష్ చంద్రబోస్, ఇందిరా డైరీ ఏపి ఎం జంగం లక్ష్మణరావు లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో స్నేహంజలి మండల సమైక్య కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇందిరా డైరీ విజయవంతంగా నిర్వహణకు గాను పాల ఉత్పత్తి, పాల సేకరణ మార్కెటింగ్ కి, రవాణాకి పకడ్బందీ ప్రణాళిక చేయాలన్నారు. డైరీలకు పాల సరఫరా చేస్తున్నవారికి గేదెల పెంపకంలో అవగాహన కల్పించాలని, గేదెలు ఉన్నవారికి గేదెల షెడ్డు, పశుగ్రాసం లభ్యత ఉన్నవారికి మరో యూనిట్ ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. అందుకు మండల కేంద్రంలో 5000 లీటర్ల సామర్థ్యం గల పాలసీతలీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందిరా డైరీలో సభ్యత్వం కలిగి ఉన్న వారికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఆయా వర్గాల కార్పొరేషన్ ద్వారా పాడి యూనిట్ల కొనుగోలుకు పాడి గేదెల యూనిట్లు ఏర్పాటుకు కావలసిన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. అనంతరం ఇందిరా డైరీ నిర్మించే స్థలాన్ని పరిశీలించారు. ఈ సమీక్ష సమావేశంలో డిపిఎం శ్రీనివాస్ రావు, ఇందిరా డైరీ అధ్యక్షురాలు అన్నపూర్ణ, మండల సమాఖ్య ఏపీఎం యద్దనపూడి పద్మాలత, సీసీలు కనకపుడి వెంకటేశ్వర్లు, లావూరి ఝాన్సీ భాయ్, కే పుల్లయ్య, జి శ్రీనివాసరావు, జెట్టి.శోభ, వివో ఏలు, పాలమిత్ర లు,సభ్యత్వం కలిగిన సభ్యులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ కు ఘన సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

జిల్లాలో లైంగిక నేరాలకు వ్యతిరేకంగా పిల్లలపై అత్యాచారం, రక్షణ (పోక్సో) చట్టం కేసులను వేగవంతమైన విచారణ చేయడానికి ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయస్థానానికి ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా బాధ్యతలు చేపట్టిన ఏ రాంబావ్ ను బుధవారం కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ సమావేశ మందిరంలో సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి, ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బండవరపు జగన్, ఎస్ఆర్ఏ అధ్యక్షులు, న్యాయవాది డా. రాజలింగు మోతె, సీనియర్ న్యాయవాదులు ఎండి సంధాని, మురళీకృష్ణ, ముల్కల కనకయ్య, జూనియర్ న్యాయవాదులు మోతె రవికుమార్, శ్రీలత, ఎస్ఆర్ఏ సభ్యులు ఆడెపు సురేందర్, డి వెంకట్, హనుమండ్ల రమేష్, వేల్పుల వెంకటస్వామి లు పాల్గొన్నారు.

## నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చి మద్దతు ధర పొందాలి

### డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు

టైమ్స్ ఆఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి
(పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి నాణ్యమైన ధాన్యాన్ని ప్రభుత్వ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తెచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామస్తులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు. ఏ-గ్రేడ్ రూ.2320, బి-గ్రేడ్ రకానికి రూ.2300లతో పాటు సన్న వడ్లకు రూ.500ల బోనస్ కూడా ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ గౌడ్, సీసీ గడ్డం యాదగిరి, శ్రీనిధి ఇంఛార్జ్ జమున, సొసైటీ డైరెక్టర్ పులుగుజ్జ యాకయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సగ్గం నర్సయ్య, కొండగడుపుల నాగయ్య, మాజీ ఉపసర్పంచ్ భాషబోయిన వెంకన్న, తప్పట్ల శంకర్, గుండగాని అంజయ్య, తునికి సాయిలు, యమగాని బిక్షం, కంచర్ల నర్సింహారెడ్డి, చిర్ర నరేష్, కొండ వెంకన్న, తునికి లక్ష్మమ్మ, ఏర్పుల మహేష్, పుల్లూరి రమేష్, మహిళా సంఘం సభ్యులు, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో నూతన మున్సిపల్ కమిషనర్ కు ఘన సన్మానం





టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన గద్దె రాజు ను బుధవారం మున్సిపల్ కార్యాలయంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రామకృష్ణాపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ నూతన మేనేజర్ గా బాధ్యతలు చేపట్టిన టి స్వామి ని సైతం శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ, మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు, కార్మికులకు నిరంతరం సేవలు అందించాలని, మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో డ్రైనేజీ సమస్యలు, పారిశుద్ధ్య సమస్యలు, స్థానిక రోడ్ల నిర్మాణాలను నిరంతరంగా పర్యవేక్షణ జరపాలని కోరారు. అదే విధంగా గత కొన్ని సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న క్యాతనపల్లి ఆర్ అండ్ బి వంతెన నిర్మాణం పూర్తి కాకపోవడం వలన ప్రజలు కార్మికులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. అదేవిధంగా నవంబర్ 1 నుండి 7 వరకు క్యాతనపల్లి రైల్వే గేటును రైల్వే అధికారులు మూసివేయడం వంతెన నిర్మాణం పూర్తి కావాలని పనులపై ఇతర కారణాల వలన మంచిర్యాల వెళ్లే ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. వంతెన పూర్తి కాకపోవడంతో అనివార్య కారణాల వల్ల, ఆరోగ్య పరిస్థితి బాగాలేక ఆసుపత్రులకు వెళ్లడం ఆలస్యమవడం వలన చాలామంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, గేటు వేయడం మూలంగా కొంత మంది కార్మికులు చనిపోయిన సంఘటనలు సైతం జరిగాయని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధికారులు రైల్వే వంతెన పనులను పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చొరవ చూపి, వంతెనను ప్రారంభించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్, ఉపాధ్యక్షుడు వి ఐలయ్య, వర్కింగ్ కమిటీ సభ్యుడు జోరుక వెంకటేష్, ఉపాధ్యక్షుడు అలవాల సంజీవ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి లింగాల రమేష్ లు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ(మోడల్)పాఠశాలకు చెందిన విద్యార్థులు జోనల్ స్థాయి వూషూ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ సారా తస్నీమ్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఉమ్మడి జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య (ఎస్జిఎఫ్) ఆధ్వర్యంలో అక్టోబర్ 29న కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని మార్వాడి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జోనల్ స్థాయి వూషూ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో అండర్-17 బాలబాలికల విభాగంలో పాఠశాల విద్యార్థులు ప్రథమం స్థానం కైవసం చేసుకొని, నవంబర్ 3న వరంగల్ జిల్లా తొర్రూరులో నిర్వహించా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాలలో 9వ తరగతి విద్యార్థి చెవుల సన్నిత్ 62 కేజీల విభాగంలో, ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థి కొండా వంశీకృష్ణ 55 కేజీల విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన్నారని తెలిపారు. ఈసందర్భంగా వారిని, కోచ్ రంగు శ్రీనివాస్ లను పాఠశాల ప్రిన్సిపాల్ సారా తస్నీమ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## అలవాల పార్ధీవా దేహానికి నివాళులు

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని



చిన్నమండవ గ్రామానికి చెందిన అలవాల సత్యనారాయణ అనారోగ్య కారణంగా మృతి చెందారు. విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు రైతు బంధు కమిటీ మాజీ సభ్యులు మంకెన రమేష్ , తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు తేలు కుంట శ్రీనివాసరావు, వంకా యలపాటి లచ్చయ్య , పర్చగాని ఏడుకొండలు, వీరబాబు, కందిమల్ల శ్రీను, పర్చగాని వెంక టేశ్వర్లు , పర్చగాని వెంకట్రాములు తదితరులు అలవాల సత్యనారాయణ పార్ధీవా దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు.

## బిజెపి మండలఅధ్యక్షుడుకు సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

శ్రీ శ్రీ హోటల్ లో జరిగినటువంటి క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యశాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా బీజేపీ పార్టీ జాతీయ నాయకులు గోలి మధుసూదనా రెడ్డి , పార్లమెంటరీ అభ్యర్థిగా తాండ్ర వినోద్ , ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్య నారాయణ పాల్గొని కార్యకర్తలకు సభ్యత్వ నమోదు గురించి వారికి వివరించడం జరిగింది. నవంబర్ 5 వరకు సభ్యత్వ నమోదు లాస్ట్ డేట్ ఉన్నాదున కార్యకర్తలు గ్రామాలలో విస్తృతంగా తిరిగి సభ్యత్వాలు నమోదు చేపించాలని వారు కోరారు.మరియు జిల్లా నాయకులు, ఖమ్మం జిల్లాలో అన్ని మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. బిజెపి మండల అధ్యక్షులు కొండా గోపి వ్యక్తిగతంగా 1011 వెయ్యి పైగా సభత్వాలు చేపించిన సందర్భంగా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా శాలువాతో సత్కరించడం జరిగింది.

## ఏంపి ఈటెల రాజేందర్‌కు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన రాజేశ్వర్ రావు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



దీపావళి పండుగ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ రాష్ట్ర ప్రజల జీవితాలలో వెలుగులు నింపాలని, ఆ లక్ష్మీదేవి కటాక్షం అందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని హిందూ బంధువులందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఫతేనగర్ బీజేపీ సీనియర్ నాయకులు కంచి మహేందర్,రఘు, కూకట్ పల్లి నాయకులు దుర్గాప్రసాదరావు, ప్రశాంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల ను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని సాయి నగర్ వెస్ట్ కాలనీ లో పదిహేడు లక్షల రూపాయల నిధులతో నిర్మాణ పనులు పూర్తయిన నూతన సీసీ రోడ్లను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా అంచుల వద్ద మట్టి వేయాలని, అలాగే మంచిగా క్యూరింగ్ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డుకు ఇరువైపులా చెట్లు పెట్టి కాలనీని పచ్చని వనంలా సుందరంగా మార్చుకోవాలని కాలనీ వాసులకు తెలిపారు. సీసీ రోడ్డు నిర్మించిన కార్పొరేటర్ కి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలియచేసారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, రఘు, ప్రవీణ్, రామరాజు, సంతోష్ బిరాదర్, ఉమేష్, సంతోష్, రాజు గౌడ్, కార్తీక్, వినీత్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లంచం తీసుకోం నిస్వార్థంగా విధులు నిర్వహిస్తాం అని ప్రతిజ్ఞ




### సూర్యాపేట విజిలెన్స్ అధికారుల విభాగం వినూత్న కార్యక్రమం

టైమ్స్ అఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిది(పోతరాజు వెంకన్న)

ట్రాన్స్ కో కార్యాలయంలో విజిలెన్స్ విభాగం ఆద్వర్యంలో మంగళవారం వినూత్న కార్యక్రమం నిర్వహించారు. మేం లంచం తీసుకోం.. నిస్వార్థంగా విధులు నిర్వహిస్తాం అని ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. అవినీతికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విజిలెన్స్ వారోత్సవాలలో భాగంగా మంగళవారం సూర్యాపేట ఎస్ఈ ఆఫీస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టెక్నికల్ డీఈ గాలి నాయుడు, విజిలెన్స్ సిఐ డి.లింగయ్య మాట్లాడుతూ ఎవరైనా సరే లంచం తీసుకోవడం నేరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మహేందర్, దుర్గాప్రసాద్, ఉపేందర్, మధు, ఎస్ఈ ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వరద బాధితులకు దుప్పట్లు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



వరద బాధితులకు దుప్పట్లు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన లైన్స్ క్లబ్ ప్రతినిధులు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్‌లో వరద బాధితుల సహాయార్థం లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఎమర్జెన్సీ గ్రాంట్ తో వరద బాధితులకు దుప్పట్లు నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమము జరిగినది.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ డి . కోటేశ్వరరావు, రీజినల్ చైర్ పర్సన్ వి శ్రీనివాసరావు , సెకండ్ వైస్ డిస్టిక్ గవర్నర్ సురేష్ జగనేని , లైన్స్ క్లబ్ బంజారాహిల్స్ , లైన్స్ క్లబ్ ఆఫ్ మెగాసిటీ ప్రతినిధులు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, బండారి ప్రసన్న ఆంజనేయులు పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## బోరు మోటారు దగ్ధం

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి



తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో తమ వ్యవసాయ బావి వద్ద గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం రాత్రి వ్యవసాయ భూమి లో ఉన్న బోరు మోటారును దగ్ధం చేశారని వారిపై చర్యలు తీసుకోవాలని రైతు కారుపోతుల నరేష్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తొండ గ్రామంలో తమ వ్యవసాయ భూమిలో వేసిన బోరు మోటర్ ను మంగళవారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేయడం మూలంగా సుమారు 1 లక్షా 80 వేల వరకు ఆస్తి నష్టం జరిగిందని అని చెప్పారు. ఈ విషయమై తిరుమలగిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి బాధితులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు తెలిపారు.

## అండర్ 17 జిల్లా స్థాయి ఖో ఖో పోటీలకు తొండ విద్యార్థి ఎంపిక

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి



తిరుమలగిరి మండలం తొండ గ్రామ హై స్కూల్ విద్యార్థి సంకటి అరుణ్ కుమార్ తుంగతుర్తి హై స్కూల్లో నిర్వహించినటువంటి నియోజకవర్గస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 ఖో ఖో పోటీలలో జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది. సంకటి అరుణ్ కుమార్ తొమ్మిదవ తరగతి చదువుతున్నాడు. ఈ ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు , మండల విద్యాధికారి ఐ శాంతయ్య, పిఈటి పొరెళ్ల వెంకన్న, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, వీరన్న,వెంకటి, సైదులు, రఘుపతి, రాజు, నాగయ్య తో పాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# కన్నుల పండుగగా శ్రీలక్ష్మీనారాయణ స్వామివారి కళ్యాణం

**కళ్యాణాన్ని తిలకించడానికి భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

**కళ్యాణం అనంతరం భక్తులందరికీ భారీ అన్నదాన కార్యక్రమం**

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

చంద్రుగొండ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో ధన త్రయోదశి, స్వామివారి జన్మదినాన్ని, పురస్కరించుకొని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగ నిర్వహించారు. గ్రామంలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారు 40 సంవత్సరాల క్రితం చాకలి వారు వారి వృత్తిరీత్యా బట్టలు ఉతికేందుకుగాను ఓ బండను సేకరిస్తుండగా కాకతీయుల కాలం నాటి శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాతి విగ్రహం బండ కింద బయటపడింది. ఆనాటి నుంచి నేటి వరకు స్వామివారికి దేవాలయం నిర్మించి నిత్య కైంకర్యాలు నిర్వహిస్తున్నారు. గుడి నిర్మాణం చేపట్టి 40 సంవత్సరాలు పూర్తి కావడంతో మంగళవారం ఆలయ ప్రాంగణంలో స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి దేవాలయ ప్రాంగణంలో కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణానికి ఉపయోగించిన ఉత్సవ విగ్రహాలను చంద్రుగొండ గ్రామస్తులు కుక్కడపు నరసింహా రావు, మంగుతాయార్, దంపతులు ఇత్తడితో చేయించి ఆలయానికి సమర్పించారు. ఆ ఉత్సవ మూర్తుల విగ్రహాలకే నేడు గ్రామస్తులు అందరి సమక్షంలో గ్రామ పురోహితులు విప్పర్ల వెంకట రామకృష్ణమూర్తి, వేణు శర్మ, వెంకన్న శర్మ, కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. కళ్యాణ అనం తరం భక్తులందరికీ తీర్థప్రసాదాలతో పాటు భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, వివిధ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# అధికారుల సేవలు అభినందనీయం..

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

విధి నిర్వహణలో సమర్థవంతంగా పనిచేసి పదవీ విరమణ పొందుతున్న అధికారుల సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. జీహెచ్ఎంసి మూసాపేట సర్కిల్ 23 ఉప కమిషనర్ రమేష్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ మల్లేశ్వర్రావు లు ఈనెల 31 న పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా సర్కిల్ కార్యాలయంలో వారినీ శాలువాతో సత్కరించి వారి సేవలను కొనియాడారు. ఉద్యోగ జీవితం నుంచి విరమణ పొందినప్పటికీ సామాజిక సేవలను కొనసాగించాలని, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, కుటుంబానికి అధిక సమయం కేటాయించాలని వారికి సూచించారు. కార్యక్రమంలో కూకట్పల్లి ఉప కమిషనర్ కృష్ణయ్య, మాజీ కార్పొరేటర్ బాబురావు, బీ ఆర్ ఎస్ నాయకులు ప్రభాకర్ తదితరులు అధికారులను సన్మానిచ్చారు..

# వాహనదారుల వేగానికి అడ్డుకట్ట

**ప్రమాదాలు నివారణలో భాగంగా డెమో పోట్రెయిట్ ఏర్పాటు : ఎస్సై స్వప్న**

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ




జాతీయ రహదారిపై వెళ్తున్న వాహనదారులు మూల మలుపుల వద్ద గ్రామాల వద్ద తమ వాహన వేగాన్ని తగ్గించి నెమ్మదిగా వెళ్లాలని చంద్రుగొండ ఎస్సై గంజి స్వప్న సూచించారు. మంగళవారం జాతీయ రహదారిపై ప్రమాదల నివారణలో భాగంగా చంద్రుగొండ పోలీస్ ఆద్వర్యంలో అయ్యన్నపాలెం మూలమలుపు వద్ద డెమో కారు కటౌటు, హెడ్ కానిస్టేబుల్ రవిని పోలిన కటౌట్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. జాతీయ రహదారిపై మూలమలుపుల వద్ద కొత్తగా వచ్చే వాహనదారులకు మూలమలుపులు కనిపించక ప్రమాదాలకు గురవుతున్నారని. దీనిని దృష్టిలో పెట్టుకొని జిల్లా ఎస్పీ, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మూలమలుపు వద్ద పోలీస్ పెట్రోలింగ్ వాహనం, హెడ్ కానిస్టేబుల్ చిత్రాన్ని పోలిన కటౌట్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీని ద్వారా వాహనదారులు మూలమలుపుల వద్దకు రాగానే పోలీస్ వాహనాన్ని, కానిస్టేబుల్, ను చూసి తమ వాహన వేగాన్ని తగ్గించడంతోపాటు నెమ్మదిగా వెళ్లడం ద్వారా ప్రమాదాలు జరగకుండా ఉంటాయనే ఉద్దేశంతో ఇవి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వాహనదారులు రోడ్డు భద్రతలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ కోటి, కే శివకుమార్, హెూంగార్డు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మన్నలు పొందిన అధికారుల సేవలు అభినందనీయం

**పదవి విరమణ పొందుచున్న అధికారులను సన్మానించిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్పల్లి జోనల్ కార్యాలయంలో పదవి విరమణ పొందుచున్న మూసాపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ అడప రమేష్ ని, మూసాపేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసిపి డి మల్లేశ్వర్ ని, డిప్యూటీ డైరెక్టర్ వెటర్నరీ ఎన్ సుకు నందన్ రెడ్డి ని సన్మానించిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, మాట్లాడుతూ డిప్యూటీ కమిషనర్ రమేష్, కార్పొరేటర్ ఉన్నప్పటి నుంచి దాదాపు 15 సంవత్సరాల సంబంధాలు ఉన్నాయని, జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో సెక్రటరీ సెక్షన్ లో పని చేస్తూ సెక్రటరీగా వివిధ సర్కిలలో డిప్యూటీ కమిషనర్ గా పనిచేసి చివరగా మూసాపేట సర్కిల్లో డిప్యూటీ కమిషన్ గా పనిచేసి రిటైర్ అవ్వడం మాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని జిహెచ్ఎంసి గా ఏర్పడి నప్పటినుండి ఉమ్మడి సర్కిల్ కానీ మూసాపేట సర్కిల్ గా ఏర్పడినప్పటి నుండి గాని పనిచేసిన డిప్యూటీ కమిషనర్ ల కంటే రమేష్ ఎక్కువగా పనిచేసి ఇటు ప్రజలకు అటు చిన్న స్థాయి అధికారుల నుండి పై స్థాయి అధికారులతో ఇటు ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు.

# అమరవీరుల వర్ధంతి సభలను జయప్రదం చేయండి న్యూడెమోక్రసీ



టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

నవంబర్ 1వ తేదీ నుండి 9వ తేదీ వరకు గ్రామ గ్రామాన అమరవీరుల వర్ధంతి సభలను నిర్వహించాల ని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎస్కే ఉమర్ పిలుపునిచ్చారు. మంగళవారం చంద్రుగొండ మండల కేంద్రంలోని న్యూడెమోక్రసీ కార్యాలయంలో సబ్ డివిజన్ కార్యదర్శి వరికూటి వెంకట్రావు అధ్యక్షతన పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమర్ మాట్లాడుతూ... సిపిఎం ఎంఎల్ పార్టీ ఏర్పడిన అనంతరం చంద్ర పుల్లా రెడ్డి, తరిమెల నాగిరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, వల్ల వెంకయ్య, కోట్ల రామ నరసయ్య, నీలం రామచంద్రయ్య, బత్తుల వెంకటేశ్వరరావు, రవన్న, ముసిమి, అమరవీరులు పూనం లింగన్న, చలమన్న ఇంకా ఎందరో విప్లవకారులు భూమికోసం, భుక్తి కోసం, ప్రజల పక్షాన పోరాడి వారి నిండు ప్రాణాలను బలి దానాలు చేశారు. వారి ఆశయ సాధన కోసం జూలూరు పాడు, చంద్రుగొండ , అన్నపురెడ్డిపల్లి, సత్తుపల్లి ఏరియా దమ్మపేట, ములకలపల్లి, అశ్వరావు పేట, తదితర ప్రాంతాల్లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పోరాడి అమరులైన వారికి విప్లవ జోహార్లు అందిస్తూ గ్రామ గ్రామాన అమరవీరుల సభలను జరపాలని జాతీయ పార్టీ, రాష్ట్ర పార్టీ, జిల్లా పార్టీ, పిలుపు మేరకు న్యూడెమోక్రసీ నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీ సంఖ్యలో సభల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సవళ్ళ ఆదినారాయణ, మారుతి రాఘవులు, బత్తుల నాగరాజు, ముదిగొండ మల్లయ్య, కారం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కులగణనతో మోడీపై యుద్ధభేరి

(మొదటి పేజీ తరువాయి)..

ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని తెలిసినప్పటికీ దేశ సమగ్రత, సమైకత్య, పటిష్టత కోసం కఠిన నిర్ణయాలు తీసుకొని ముందుకు సాగిన ధీర వనిత ఇందిరాగాంధీ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించకుని సీఎం ఆమెను స్మరించుకున్నారు. రాజాభరణాల రద్దు, బ్యాంకుల జాతీయాకరణ వంటి విప్లవాత్మక నిర్ణయాలతో దేశ ప్రగతికి, పేదల అభ్యున్నతికి ఇందిరాగాంధీ ఎంతగానో కృషి చేశారని చెప్పారు.

# ఐడీఎల్ రంగధాముని చెరువు పరిశీలించిన ఎమ్మెల్యే కృష్ణా రావు

**అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి అధికారులకు ఆదేశాలు..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి ఐడీఎల్ రంగధాముని చెరువు అభివృద్ధి పనులను సత్వరం పూర్తి చేసేవిధంగా పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం ఐడిఎల్ చెరువు పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు అభివృద్ధి పనుల్లో భూములు కోల్పోతున్న రైతులను పిలిచి వారికి తగిన నష్ట పరిహారం ప్రభుత్వం ద్వారా ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. గత కొంత కాలంగా తమ భూముల్లోనుంచి పైప్ లైన్ పనులకు, చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ పనులకు అడ్డు తగులుతున్న రైతులు భయపడాల్సిన అవసరం లేదని ప్రభుత్వం నష్ట పరిహారం కింద భూములు కోల్పోతున్న వారికి టిడీఆర్ ఇస్తుందని ఆది ఇప్పించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. సుమారు 19 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో గత ప్రభుత్వ హయాంలో అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటిఆర్ చేతులమీదుగా పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. కొంతమేరకు పనులు పూర్తి కాగా మరి కొంతమేర పనులు పెండింగ్ లో ఉండటంతో త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఐడిఎల్ చెరువు పనులు పూర్తి ఐతే చెరువు ప్రాంతం చుట్టూ ప్రక్కల వారికి ఆహ్లాదము అందించడంతో పాటుగా ఉదయం సాయంత్రం వేళల్లో వాకింగ్ వ్యాయమం చేసుకునేందుకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. పనులు త్వరగా పూర్తి అయ్యేందుకు స్థానికులు కూడా అధికారులకు సహకరించాలని కోరారు. కార్యక్రమలో మాజీ కార్పొరేటర్ బాబురావు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్లతో పాటు మున్సిపల్, ఇరిగేషన్, హుడా విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు సమాజానికి, ప్రజలకు జవాబుదారి తనంగా ఉండాలి

- ప్రజా క్షేత్రంలో సమస్యలు వెలికి తీయాలి
- వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ కు అండగా ఉంటా...
- కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల బోర్డు పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం





టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

విలువలతో కూడిన జర్నలిజంతో, జర్నలిస్టులు సమాజానికి, ప్రజలకు జవాబుదారి తనంగా ఉండాలని కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల బోర్డు పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం అన్నారు. బుధవారం వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల బోర్డు పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజాన్ని ముందుకు తీసుకుపోవడంలో, ప్రజలను చైతన్యపరచాలనే సద్భావనతో నిష్కలమైన మనసుతో జర్నలిస్టులు అందరు ముందుకు రావడం అభినందనీయం అని అన్నారు. ఎవ్వరికి కూడా తలవంచక శక్తి యుక్తితో ప్రయాణం చేసినట్టయితే వాస్తవాలు చూసి, వాస్తవాలు తెలుసుకొని, వాస్తవమైన వార్తలు రాస్తేనే ప్రజల్లో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. ఎవరో చెప్పిన అపోహలను నమ్మి వార్తలు రాయకుండా, ప్రత్యక్షంగా చూసినప్పుడు, తెలుసుకున్నపుడు, క్షేత్ర స్థాయిలో ప్రయాణం చేసి వాస్తవాలను వెలికి తీసి ఈ సమాజానికి అందించాల్సిన బృహత్తరమైన బాధ్యత జర్నలిస్టులపై ఉందన్నారు. ప్రజా క్షేత్రంలో మంచి అనిపించుకుంటే రాబోయే రోజుల్లో ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసుకొని కమిటీ నియమించుకోవడం శుభ పరిణామం అని, జర్నలిస్టులకు, ప్రెస్ క్లబ్ కు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ వుంటాయని హామీ ఇచ్చారు. ప్రతి జర్నలిస్ట్ అందరిని సమన్వయం చేసుకుంటూ ఐక్యతతో పని చేయాలని సూచించారు. అనంతరం ప్రెస్ క్లబ్ సభ్యులు ఈగ మల్లేశంను, అతిధులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ, కాంగ్రెస్ గిరిజన విభాగం రాష్ట్ర నాయకులు రాయపురం సాంబయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు తుమ్మల రవీందర్, మంచాల రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు మైస సురేష్, జిల్లా నాయకులు కమ్మగోని ప్రభాకర్, బీజేపీ మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి, బీజేపీ పట్టణ అధ్యక్షులు పెద్దూరి రాజుకుమార్, జిల్లా నాయకులు కొండేటి సత్యం, బిఆర్ఎస్ నాయకులు సిలివేరు కుమారస్వామి, తుమ్మల యాకయ్య, కరిమిల్ల సంపత్ రావు, ఎండీ రహీం, కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు కర్ర మాలతి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకురాలు ఇల్లందుల ఎలీషా, తీగల సునీత, నాయకులు పోశాల వెంకన్న గౌడ్, నాంపల్లి రవి, గుజ్జ రవీందర్ రెడ్డి, మల్లు నాయక్, సీపీఐ మండల కార్యదర్శి ఆరెల్లి రవి, మండల సహాయ కార్యదర్శి సాతుపెల్లి భాస్కర్, మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్, మాదిగ జేఏసీ నాయకులు జన్ను రాములు, వల్లందాసు కుమార్, జక్కి శ్రీకాంత్, మారపాక ఎల్లయ్య, కంజర్ల మహేష్, పర్వతగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముదురుకోల నాగరాజు, రఫీ ఎండీ, నాగుల రాజు, శ్రీకాంత్, చందన్, వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఐత ప్రవీణ్ కుమార్, అధ్యక్షులు మల్లెపాక కుమార్, ఉపాధ్యక్షులు మునుకుంట్ల దేవేందర్, బుర్ర వెంకటరమణ, ట్రెజరర్ పిట్టల భాస్కర్, ప్రచార సమన్వయ కర్త పసునూరి మురళి, ముఖ్య సలహాదారు బిర్రు కరుణాకర్, కార్యవర్గ సభ్యులు కత్తి వేణు కుమార్, గడ్డం నాగరాజు, గడ్డం రాజేందర్, ఆభర్ల రాజ కొమురయ్య, అనిల్ సట్ల, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

